## Introduction

(పరిచయం)

అందరికీ వందనం. ఏస్ ఇంజనీరింగ్ కాలేజి మీద నమ్మకం ఉంచి మా కేలేజిలో మీ పిల్లలకు అడ్మిషన్ తీసుకున్న మీ అందరికీ అందరికీ ఏస్ ఇంజనీరింగ్ కాలేజి తరఫున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సంవత్సరం మా ఏస్ కుటుంబంలో సభ్యులుగా, బంధువులుగా చేరడానికి  చొరవ చూపిన అందరికీ ఆనందంగా స్వాగతం పలుకుతున్నాను. కాలేజిలో అందరితో కలిసి జరుపుకోవలసిన ఈ పండుగను ఇలా వర్చువల్‌గా చేసుకోవలసి రావడం బాధాకరంగానే ఉన్నా, మనందరి క్షేమం దృష్ట్యా తప్పడం లేదు. భవిష్యత్తులో అవకాశం దొరికిన వెంటనే మిమ్మల్ని కాలేజికి ఆహ్వానించి మీతో ముచ్చటిస్తానని మాట ఇస్తున్నాను. ఐతే మేము మిమ్మల్ని పిలచినపుడు మీరు కూడా స్పందించి తప్పకుండా రావాలి. మన పిల్లల భవిష్యత్తు మన ఇద్దరి సమిష్టి బాధ్యత.

## Background

నేపధ్యం

నేను ఏస్ ఇంజనీరింగ్ అకాడమి మొదలు పెట్టినప్పుడు మాదగ్గరికి వచ్చే పిల్లలలో ఒకే సమాధానం ఉన్న ప్రశ్నను కొంచెం  మెలితిప్పి అడిగితే కొత్త ప్రశ్న అనుకుని కన్ఫ్యూజ్ అవ్వడం మాకు కన్పించిన ముఖ్యమైన లోటు. ఉదాహరణకు మీ బాబాయి పేరు ఏమి అని అడిగితే సమాధానం టక్కున చెప్పే వారిని మీ నాన్న తమ్ముడి పేరు ఏమి అని అడిగితే గుటకలు మింగడం లాగ అన్న మాట.  అంటే చదువుకోవడం అన్నది ప్రశ్నలకు సమాధానాలుగా కాకుండా సబ్జెక్టు మౌలికాలు (ఫండమెంటల్స్) బాగా నేర్పితే ప్రశ్న ఎట్ల తిప్పినా సమాధానం ఇవ్వగలిగిన సామర్థ్యం వస్తుంది కదా అని ఆలోచించడం జరిగింది. అందరినీ కాకపోయినా కొందరినైనా అలా తయారు చేస్తే పరిశ్రమలు, సమాజం పట్ల మావంతు

బాధ్యత కొంతైనా పూర్తి చేసినవాళ్ళం ఔతాము కదా అని ఆలోచించి 2007 లో ఏస్ ఇంజనీరింగ్ కాలేజి స్థాపించాము.

## One Goal - Two dimensions

## (ఒకే గమ్యం రెండు కోణాలు)

గమ్యం ఒకటే ఉన్న రెండు ముఖ్యమైన దిశలలో కాలేజిని అభివృద్ధి చెయ్యాలని గుర్తించడం జరిగింది. ***మొదటిది***, పాఠాలు చెప్పడంలో నాణ్యత పాటించడం. దీనికి నాణ్యమైన, అనుభవం ఉన్న లెక్చరర్లు, ప్రొఫెసర్లు అవసరం. అట్టివారిని నియమించాము. కాలేజిలో ఉన్న లెక్చరర్లతో పాటు ఏస్ ఇంజనీరింగ్ అకాడమిలో ఉన్న ఫాకల్టీతో కూడా పాఠాలు చెప్పించడం ద్వారా సబ్జెక్టు నేర్పేటప్పుడు కేవలం JNTUH పరీక్షలకే కాకుండా వేర్వేరు పోటీ పరీక్షలలో ఇచ్చే కష్టం కాకపోయినా క్లిష్టమైన ప్రశ్నలకు (twisted and complex rather than tough), సమాధానాలు సాధించే పద్ధతి నేర్పడం, ఆలోచన సరళికి పదును పెట్టడం ద్వారా మన ఏస్ పిల్లలకు ఫండమెంటల్స్ మీద మంచి పట్టు తెప్పించడం. ***ఇక రెండవది*** నాణ్యమైన విద్యకు సంబంధించి ప్రభుత్వం, యూనివర్సిటిలు నిర్ణయించే ప్రామాణిక అర్హతలు సంపాదించుకోవడం. వీటికి అప్లై చేసుకోవడానికి కాలేజి అర్హత పొందగానే ఆ ప్రక్రియ మొదలు పెట్టి సాధించడం. ఈ క్రమంలో NBA for all the branches, NAAC, Autonomous స్థాయిని తెచ్చుకోవడం జరిగింది. ఈ రోజు ఈ మూడు ప్రమాణాలు (valid) వాలిడ్‌గా ఉన్న అతికొన్ని కాలేజీలలో మన **ఏస్** ఒకటి అనే వార్తను, విషయాన్ని మీ అందరితో గర్వంగా పంచుకుంటున్నాను.

## Third dimension – Imparting employable skills

## మూడవ కోణం - నైపుణ్యాల అభివృద్ధి

ఐతే ఈ రెండు ఎద్దుల బండి ప్రయాణంలో సంతృప్తి చెందే అవకాశం లేదు. ఇంజనీరింగ్ రంగంలో రోజుకు ఒక కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తున్నది. కొలువులు సంపాదించుకోవాలంటే టెక్నాలజీలో వస్తున్న మార్పులను, అందులో ఉండే అవకాశాలను మన పిల్లలకు అర్థమయ్యేలా వివరించడం, ఆ పైన వారి ఇంటరెస్టును బట్టి అవసరమైన స్కిల్స్ నేర్పడం. ఇవి నేర్పడానికి అవసరమైన స్పెషలిస్టులను గుర్తించడం ఇంకొక కోణం. ఈ కోణంలో పిల్లలను సిద్ధం చెయ్యడానికి ప్రత్యేకంగా **స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్** స్థాపించి అనుభవం ఉన్న ట్రైనర్లను నియమించడం జరిగింది. బి.టెక్‌తోపాటు నాలుగేళ్ళపాటు ప్లేస్‌మెంట్ రెడినెస్ కోసం ట్రైనింగ్ ఇవ్వడానికి **Butterfly** పేరుతో ట్రైనింగ్ ప్రోగాం డిజైన్ చేశాము. కంపెనీలు నిర్వహించే రిక్రూట్మెంట్ టెస్టులకు అవసరమైన ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్ గ్రామర్ మొదలుకొని, టెక్నికల్ సబ్జెక్టులలోను, ప్రోగ్రామింగ్‌లోను కంపెనీల అవసరాలకు ఉపయోగపడే స్థాయిలో నేర్పించి, ప్రాజెక్టులు చేయించి మనపిల్లల సామర్థ్యాన్ని పెంచే ప్రక్రియను చేపట్టాము. వీటికి తోడు, ప్రతి ఒక్క కంపెనీ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించిన ప్రత్యేక శిక్షణ, ఆ కంపెనీ గతంలో అడిగిన ప్రశ్నలు, అదే పద్ధతిలో ఉన్న మాదిరి ప్రశ్నలు అభ్యాసం చేయించడం, మాక్ టెస్టులు నిర్వహించడం, మాక్ ఇంటర్వ్యూలు క్రమం తప్పకుండా నిర్వహించడం అనే నిరంతర ప్రక్రియ ఈ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ బాధ్యతగా చేసుకున్నాము.

ఈ సమిష్టి కృషి మంచి ఫలితాలను ఇస్తున్నది. మన పిల్లలు మంచి ఉద్యోగాలను సంపాదించుకోవడం మాకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చింది. అందులో కొన్ని మీతో పంచుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. టిసిఎస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు నిర్వహించే జాతీయ, అంతర్జాతీయ నియామక పరీక్షలలో ప్రతిభను కనబరిచి మనపిల్లలు ఎక్కువ సంఖ్యలో సెలెక్ట్ ఔతున్నారు. అలాగే అడోబి, హిటాచి వంటి మల్టి నేషనల్ కంపెనీలలో కూడా మన పిల్లలు ఉద్యోగాలు పొందుతున్నారు. వీటితో పాటు కొత్త టెక్నాలజీలలో పనిచేసే కంపెనీలలో కూడా సెలెక్ట్ ఔతున్నారు. జీతాల పరంగా చూస్తే దాదాపు మూడురెట్లు ఎక్కువ

జీతంతో మనపిల్లలు సెలెక్ట్ ఔతున్నారు. సగటు జీతంలో రెండు వందల శాతం పైగా అభివృద్ధిఉంది. వీరి ప్రతిభను కనబరిచి వీరు మాకు గర్వ కారణమౌతున్నారు.

## Higher Studies

(ఉన్నత అధ్యయనాలు)

ఉత్త కొలువుల సంగతే ఉందే మరి పైచదువులకి వెళ్ళేవారి గురించి పట్టించుకోదా ఈ కాలేజి అనుకునేరేమో. అసలు ఏస్ కాలేజికి పెద్దన్న ఏస్ ఇంజనీరింగ్ అకాడమి. ఈ పెద్దన్న గేట్ కోచింగ్‌లో మంచి పేరున్న వాడు. ఈ గేట్ పరీక్షలో రాంక్ తెచ్చుకుంటే మనదేశంలో ఐఐటిలు మొదలుకొని అన్ని యూనివర్సిటీలలోనూ ఎంటెక్ చెయ్యడానికి, విదేశాలలో కొన్ని పెద్ద యూనివర్సిటిలలో ఎంఎస్ చెయ్యడానికి, ఇంకా కొన్ని ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలకి అవకాశం ఉంటుంది. ఎంటెక్ చెయ్యాలునుకునే వారికి ఆ ట్రైనింగ్ ఉంటుంది.

అలాగే విదేశాలకు వెళ్ళాలనుకునే వారికి తగిన సలహాలు, సూచనలు, బయటినుంచి ఎక్స్‌పర్ట్‌లను పిలిపించి వాళ్ళచేత గైడెన్స్ ఇప్పిస్తాము. ఇట్టి విద్యార్థుల కోసం ఉచితంగా సేవలు అందించే జిఇసిఎఫ్, ఐస్కూల్‌కనెక్ట్, అనే రెండు సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నాము.

## కొత్త టెక్నాలజీలలో మన పిల్లకు గల అడ్వాంటేజ్ (అవకాశాలు)

ఈ సంవత్సరం నుంచి మూడు కొత్త కోర్సులను మా కాలేజిలో ప్రవేశ పెట్టాము - ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డాటా సైన్స్, ఐఒటి. మార్కెట్‌లో డిమాండ్ ఉంది అనే ఉద్దేశ్యంతో పెట్టినవి మాత్రం కాదు అని చెప్పదలచుకున్నాను.

మూడు సంవత్సరాల క్రితం నుంచే ఈ బ్రాంచిలకు సంబంధించిన ట్రైనింగ్ ప్రోగ్రాలు నిర్వహిస్తున్నాము, మా ఫాకల్టి శిక్షణ తీసుకుని, పిల్లలకు నేర్పి, వారిచేత ప్రాజెక్టులు

చేయించడం జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్‌కి సంబంధించి ఆరు సంస్థలతో శిక్షణ, ఉద్యోగ అవకాశాల ఒప్పందాలు చేసుకున్నాము.

ట్రైనింగ్ పూర్తి చేసిన పిల్లలందరూ మా ప్లేస్‌మెంట్ సెల్ సహాయంతో మంచి కంపెనీలలో ఉద్యోగాలు సంపాదించుకోగలిగారు. అలాగే ఐటి రంగంలో జోనల్ స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను వివిధ పోటిలలో మన పిల్లలు ప్రైజ్‌లు గెలుచుకోవడం జరిగింది. ఈ విధంగా మాకు మేము పరీక్షలు పెట్టుకుని, లక్ష్యాలను సాధించిన తరువాతే ఈ కోర్సులను మొదలు పెట్టాము.

**<u>మీ తోడ్పాటు మాకు అవసరం</u>**

ఇంజనీరింగ్ కోర్సులు చేసినవారికి భవిష్యత్తు ఎన్నటికైనా బాగానే ఉంటుంది ఐతే, మేము అందించే నాణ్యమైన చదువులకు మన పిల్లలు శ్రమ అనే విలువను జోడిస్తే బంగారు భవిష్యత్తుకు పునాది ఏస్ ఇంజనీరింగ్ కాలేజిలో వేసుకోవచ్చు.

మనపిల్లలు మంచి బాట నడవాలంటే ఆ బాట వారు వేసుకోవడంలో మా ఉపధ్యాయుల, మీ తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంది.

**<u>మా బిడ్డ ఇంజనీరింగ్‌కి వచ్చిన తరువాత మనం చెప్పేది ఏమీ ఉండదు, అంతా తనకే తెలుసు అని మాత్రం అనుకోకండి. నిజం చెప్పాలంటే ఇప్పుడే తల్లిదండ్రుల అవసరం చాలా ఉంటుంది</u>.**

కాలేజి నుంచి రాగానే ఈరోజు విశేషాలు ఏమిటి బిడ్డా అని ఆరా తియ్యండి. వాళ్ళు చెప్పుకునే కష్ట సుఖాలలో సుఖాలు మీవద్దే ఉంచుకుని ***కష్టాలు మాతో పంచుకోండి***. మాకు వీలైనంతమేరకు సహకారం అందించి మన బిడ్డ ఆ కష్టాన్ని అధిగమించేలా చేద్దాం. ఇన్నేళ్ళూ జాగ్రత్తగా చూసుకున్నారు. అలాగే ఇంకొక్క నాలుగేళ్ళు, లేదా కనీసం రెండు సంవత్సరాలు మీ బాధ్యతలను పెంచుకోండి, మాతో సహకరించండి, మన బిడ్డ ముందడుగుకి మీ పాత్ర చాలా అవసరం.

## కరోనా తెచ్చిన చిక్కులు, అవకాశాలు - లాక్‌డౌన్‌లో మా పనులు

ఈ కరోనా కాలం అందరికీ కొత్త చిక్కులు, కొత్త సమస్యలు తెచ్చిపెట్టింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఐతే ప్రతి ప్రమాదంలోనూ ఒక కొత్త అవకాశం దొరుకుతుంది అనేది కూడా అంతే నిజం. మన విద్యా రంగంలో ఈ కరోనా కాలేజీలు మూసేస్తే, ఆన్‌లైన్ క్లాసులకి, కొత్త తరహా బోధనలకి తలుపులు తెరిచింది. అలాగని చదువు అంతా ఆన్‌లైన్‌లో జరుగుతుందని కాదు, క్లాస్‌రూంలు అనవసరమని అర్థమూ కాదు.

మార్చి 14 వ తేదీ లాక్‌డౌన్ కారణంగా కాలేజీలు మూతబడితే ఒక్క వారం వదిలి మార్చి చివరి వారంలో మా కాలేజి ప్లేస్‌మెంట్ ట్రైనింగ్, ఆ పైన బి.టెక్ క్లాసులు ఆన్‌లైన్‌లో మొదలు పెట్టేశాము. ఎప్పటికైనా యూనివర్సిటి పరీక్షలు నిర్వహిస్తుందని, అవకాశం దొరికిన వెంటనే కంపెనీలు రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తాయని ముందుగానే ఊహించి, అట్టి పరిస్థితులలో మన పిల్లలు ఇబ్బంది పడకూడదని మేము ముందు జాగ్రత్త చర్యగా ఈ ఆన్‌లైన్ క్లాసులు మొదలు పెట్టాము. అంతే కాకుండా పరీక్షలకి ముందు రివిజన్ క్లాసులు కూడా నిర్వహించాము. దీని వలన మాపిల్లలకి అడ్వాంటేజి దొరికిందని మా విశ్వాసం. కంపెనీల ప్లేస్‌మెంట్‌లో మా పిల్లలు ఉద్యోగాలు తెచ్చుకోవడం ఇందుకు రుజువు.

**దాదాపు రెండు వందలకు పైగా ప్రోగ్రామింగ్ ప్రాక్టీస్ పరీక్షలు కంపెనీలు ఎలా నిర్వహిస్తాయో అలాగే నిర్వహించాము. ఐదు వందలకు పైగా ప్రోగ్రాములలో ట్రైనింగ్ ఇచ్చాము. రెండు వేలకు పైగా ఆప్టిట్యూడ్ కొశ్చన్లు ప్రాక్టీస్ చేయించాము. వందల సంఖ్యలో రీజనింగ్ వర్బల్ ప్రశ్నలను ప్రాక్టీస్ చేయించాము. ఈ శ్రమకు ఫలితమే ప్లేస్‌మెంట్‌లో రిజల్ట్.**

ఊళ్ళలో ఉన్న కొందరు పూర్తిగా ఉపయోగించుకోలేక పోవడం మూలాన ఇంకా ఎక్కువ ఫలితాలు పొందలేక పోయాము.

## <u>మాపాఠాలు ఇంటర్నెట్‌లో</u>

ఇక బి.టెక్ సబ్జెక్టుల విషయానికి వస్తే, ఆన్‌లైన్‌లో చెప్పిన క్లాసులు రికార్డ్ చేసి యుట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాము. ఏ కారణం వల్లనైనా క్లాసులకి అటెండ్ కాలేక పోయిన పిల్లలు నష్ట పోకుండా తరువాత వినే వెసులుబాటు కలిగించాము.
ఇక ముందు కూడా మా ఫాకల్టీ చెప్పే పాఠాలను రికార్డ్ చేసి ఇంటర్‌నెట్‌లో పెడతాము. వీలున్నప్పుడల్లా, వినాలనుకున్నప్పుడెల్లా ఎవరైనా ఈ పాఠాలను వినవచ్చు.

## <u>మా కాలేజి లక్ష్యం</u>

ఇంకొక విషయం మీతో పంచుకోదలచుకున్నాను. సాధారణంగా విద్యార్థులు లక్ష్యాలు పెట్టుకుని పెద్దపెద్ద జీతాల ఉద్యోగాలు తెచ్చుకోవాలని అనుకుంటూ ఉంటారు. కాలేజీలు అలాంటి లక్ష్యాలు పెట్టుకోవు. కానీ మా కాలేజి రాబోయే రెండు లేక మూడు సంవత్సరాలలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలను లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నది. అందుకు మీ సహకారం, ప్రోత్సాహం చాలా అవసరం. దయచేసి మాతో సహకరించండి. **మా కాలేజి పిల్లలు పెద్ద ఉద్యోగాలు తెచ్చుకుంటే లేక పెద్ద పేరున్న కాలేజీలలో ఆడ్మిషన్లు తెచ్చుకుంటే విని నలుగురితో చెప్పుకుని సంతోషించే అల్ప సంతోషులం మేము.** మాకు అంతకు మించిన ఆనందం మరొకటి లేదు.

## <u>ఇంజనీరింగ్ విద్యార్థులకు కంప్యూటర్ చాలా అవసరం.</u>

చివరిగా, మీపిల్లలకు ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ నాణ్యంగా ఇవ్వాలన్నా, మేము ఇచ్చిన ట్రైనింగ్ మీపిల్లలు చక్కగా ప్రాక్టీస్ చెయ్యాలన్నా, మంచి ఫలితాలు సాధించాలన్నా కంప్యూటర్ అవసరం. అంతే కాదు. చాలా ట్రైనింగ్ ప్రోగ్రాంలు ఆన్‌లైన్ లో ఉంటున్నాయి. మొబైల్‌లో చదవగలిగినా ప్రాక్టీస్ చెయ్యాలంటే సాధ్యం కాదు. ఒక వేళ వీలున్నా అది పూర్తి స్థాయి ప్రాక్టీస్ కాదు.
మీ వీలును బట్టి డెస్క్‌టాప్ కానీ లాప్‌టాప్ కానీ కొనివ్వండి. దయచేసి దీనిని ఖర్చుగా మాత్రం చూడకండి. మన బిడ్డ భవిష్యత్తుకి పెట్టుబడిగా చూడండి.

**My appeal to students**

Enjoy your stay here. Enjoy all that comes your way in the process of learning. We have beautiful infrastructure from studies to entertainment to physical fitness. Utilize it appropriately. Remember that you carry not only the hopes and aspirations you, your parents and your college, but also the name of your family and college. You also owe to the society. This is huge responsibility coupled with your freedom. Strike balance between the two. WE are here to support you.

God bless All